|| శ్రీః ||

కన్నడ మూలము. సత్యధ్యానాచార్యులు
తెలుగు అనువాదము. సరస్వతీ అన్వేష్ భీంగల్
జయతీర్థవిద్యాపీఠం, బెంగళూర్

ప్రకృతి తనలో ఉన్నటువంటి ప్రతియొక్క వస్తువుల మూలకంగా మానవులకు జీవనశైలని నేర్పుతుంది.

భూమాతకు పచ్చని చీరలా ఉండే వృక్షములు పరోపకారమనే పాఠమును తెలుపుతూంటాయి. మనిషి ప్రకృతిని నశింపజేసి ఇతరులకు కీడుచేసి సుఖపడతాడు. కాని వృక్షములు, ప్రపంచ- -ముయొక్క కీడుని స్వీకరించి మంచిచేయును. ప్రకృతిచే పరిశుద్ధమైన ఆహారమును స్వీకరించి మాలిన్యమును విడిచే, శుద్ధవాయువుని సేవించి విషానిలమును వదిలే మనవుడెక్కడ,జిగుప్సి- -తమైన దుర్గంధభరితమైన (గొబ్బరమును) దానిని స్వీకరించి, తీయనై పరిమళమైన ఫలపుష్ప- -ములనిచ్చే, త్యాజ్యమైన వాయువుని సేవించి శుద్ధప్రాణవాయువుని విడిచి వాతావరణమును పవిత్రీకరించే వృక్షములెక్కడ.

మానవుడి జీవనము-వృక్షములజీవనముయొక్క తారతమ్యము గూర్చి మరొక ఉదాహరణమును చెప్పుకోవచ్చు. ఎండ, చలి, వానలచే తనను రక్షించుకొనుటకు మానవుడు వృక్షములను నరికి గృహమును నిర్మించుకుంటాడు. అయితే వృక్షాలు తమపై పదే పదే ఎండ, వాన, చలి ఈ మూడిటి ప్రభావము ఉన్నప్పటికి వీటన్నిటిని సహించుకొని ఆశ్రయము కోరి వచ్చినవారికి చల్లని నీడనే ఇచ్చేదవు. ఇంతే కాదు వృక్షముల ప్రతియొక అంశమూ కూడ పరోపకారమునకైయున్నది. బీజములనుంచి, మొదలుకొని ఫలపుష్పములవరకూ వాటి ప్రతియొక్క వస్తవూ ఉపయోగక- -రమైనది. వృక్షములు తమవద్దకు వచ్చిన వారిని నిరాశపరచవు. మానవుడు జన్మించినపుడు, తొట్టిలుగా, పెరుగుదలకు అన్నముగా, శ్వాసించుటకు వాయువుగా, నివసించుటకు గృహముగా, అనారోగ్యమైతే ఔషధముగా, ఆఖరకు మరణిస్తే మండే కట్టెలుగా తన జీవితాన్ని ఇతరుల సేవకోసమే దాసోహం చేస్తున్నవి. నిజముగా వృక్షముల జీవనము సార్థకము. అందులకే పూర్వీకులు,

పరోపకారాయ ఫలన్తి వృక్షాః పరోపకారాయ వహన్తి నద్యః ।
పరోపకారాయ దుహన్తి గావః పరోపకారార్థమిదం శరీరం ॥

వృక్షములు పరోపకారమునకై ఫలిస్తాయి. నదులు ప్రవహిస్తాయి. గోవులు

పాలనిస్తాయి.

ఇవేవి కూడ తమ స్వార్థాన్ని చూసుకోవు. కాబట్టి మన శరీరమును కూడ పరోపకారము

-నకే, నయొజించవలెను. అని పలికినారు. కావున వెనుకటిదంతయూ మరచి నూతన-

సంవత్సరము నంచి వృక్షములవలె పరోపకారజీవనమును పాటిస్తూ జీవనమును సార్థకము చేసుకొందుము గాక...

॥ శ్రీ కృష్ణార్పణమస్తు ॥